ప్రజాశక్తి

Vol. 2, no. 107

(Apr. 22, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 107

(Apr. 22, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

## చల్లపల్లిలో పిచ్చవాని అరెస్టు

చల్లపల్లి, ఏప్రియల్ 17

16 వ తేదీ రాత్రి 12 గంటలకు చల్లపల్లిలో పిచ్చవాడొకడు తిరుగుతున్నాడు. ఇతనిని రిజర్వుపోలీసు ఒకడు పలుకరించగా మాట్లాడలేదు. పిలిస్తే మాట్లాడవా? అని ఆ పిచ్చవానిని పోలీసు తీవ్రముగా కొట్టి అరెస్టుచేశారు. పిచ్చవానికేకలు విన్న గ్రామస్థులు వచ్చి రిజర్వుకానిస్టేబిల్‌ను చీవాట్లుపెట్టి పిచ్చవానిని వదలించారు. ఆర్డినెన్సు ఎంత విచ్చగా ప్రయోగించబడుచున్నదీ చూచి ప్రజలు అసహ్యించుకొంటున్నారు.

Regd. No. 4486 4 పేజీలు అణా

# ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2 ] బెజవాడ 22–4–47 మంగళవారం [ సంచిక 107

## బరోడా రైల్వే కార్మికుల సమ్మె

5200 మంది పాల్గొంటున్నారు

బరోడా, ఏప్రిల్ 21

బరోడాస్టేటు రైల్వే వర్కుషాపులో 5200 మంది కార్మికులు ఈవేళ సమ్మెచేశారు.

రైల్వే అధికారులు కొంతమంది కార్మిక నాయకులపై తప్పుడుకేసులు పెట్టారు. ఒక కార్మికుడిని అకారణంగా తొలగించారు. ఇతనిని తిరిగి పనిలోకి తీసుకోవాలనీ, వారిపై కేసులు ఎత్తివేయాలనీ కోరుతూ కార్మికులు సమ్మె ప్రారంభించారు.

# ఈ తీర్మానంచేసి భోపాలు ప్రజలకు ముఖంచూపలేను

—భోపాలు ప్రతినిధి

## నరేంద్రమండలితో చేసుకున్న రాజీపై సంస్థాన మహాసభ చర్చ

### కాంగ్రెస్ నాయకుల రాజీపంథా ప్రజా వాంఛలకు స్వస్తిజెప్పింది

గ్వాలియర్, ఏప్రిల్ 20

ఈరాత్రి అఖిలభారత సంస్థాన ప్రజా మహాసభలో, విషయనిర్ణయసభలో విన్న చేసిన తీర్మానాలన్నీ ఆమోదింపబడినవి. సభముగిసింది. వచ్చే సమావేశం హైద్రాబాదులో జరుగుతుంది.

రాజ్యాంగసభకుసంస్థానప్రతినిధులను ఎన్నుకునే విషయమై నరేంద్రమండలిలో చేసుకున్న రాజీ తీర్మానంపై తిరిగి మహాసభలోనిన్న నెహ్రూగారు ప్రసంగించారు. యీ రాజీని నిరాకరించాలని తెచ్చిన సవరణలు కొన్నిటిని అధ్యక్షత వహించిన డాక్టరు పట్టాభిగారు త్రోసివేశారు. కొన్ని ఓటుకు పెట్టగా ఓడిపోయాయి.

బాధ్యతాయుత ప్రభుత్వాలు సంస్థానాలలో ఏర్పడాలని, రిపబ్లిక్ స్థాపనమే తమ ఆశయమని తెలిపే తీర్మానాలు ఆమోదింపబడినవి.

### శనివారంరాత్రి చర్చావివరాలు

నరేంద్రమండలితో చేసుకున్న రాజీని ఆమోదించాలని విషయనిర్ణయ సభ చేసిన తీర్మానాన్ని మహాసభలో హీరాలాల్ శాస్త్రి ప్రవేశపెడుతూ ఇలా అన్నాడు:

"ఈరాజీ షరతులు మనమనుకున్నంత ఆశాజనకంగా లేవని నేను అంగీకరిస్తాను. కాని పరిస్థితులవల్లను, రాజ్యాంగసభ కార్యక్రమానికి విఘ్నం కలిగించరాదనే కోర్కెవల్లను కాంగ్రెసు నాయకులు కొన్నిటికి ఒప్పుకున్నారు. సంస్థాన ప్రజలు దేశానికి చేరు కోవడానికి ఇదొక్కటే మార్గం.

"రాజ్యాంగసభతో సహకరించని సంస్థానాధిపతులు, ప్రజలమాటలు వినకపోతే త్వరలో తమ వినాశానికి కారణమైన తిరుగుబాటులను ఎదుర్కోవలసి వస్తుంది"

### ప్రజలే ప్రతినిధులను ఎన్నుకోవాలి

విషయ నిర్ణయసభలో సవరణ తెచ్చిన గులాం మహమ్మద్ సాదిక్ (కాశ్మీర్) తిరిగి అదే సవరణ తెచ్చాడు.

"రాజ్యాంగసభకు ప్రతినిధులను పంపవలసిందిగా ప్రజామండలులనే కోరాలి" అని ఆ సవరణలో ఉన్నది. ఈ సవరణ విషయ నిర్ణయసభలో ఓడిపోయిందంటూ అధ్యక్షుడు త్రోసివేశారు.

కుల్వంతరాయ్ (పాటియాలా) ఒక సవరణ తెచ్చారు. నిజమైన ప్రజాప్రతినిధులను పంపుతామన్న సంస్థానాధిపతులను మాత్రమే అభినందించాలన్నారు. "పాటియాలా తన సంస్థానంనుండి వెళ్లేఇద్దరు ప్రతినిధులనుకూడ ఎన్నుకోబడిన వారినే పంపుతామన్నారు. కాని వారిని ఎన్నుకోవలసిన శాసనసభను పూర్తిగాతన ఖాబేదార్లతో నింపుతున్నారు ఇలాంటి వారిని అభినందించరాదు." అని అన్నారు. కాని పట్టాభిగారు చాల వివరాలలోకి పోతుందని ఆ సవరణను ఉపసంహరించు

ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చతుర్వేది (భరత్‌పూర్) రామానంద బాజ్పాయ్, షాకిర్ అలీ సాహెబ్ (భోపాలు) గారలు మాట్లాడారు. షాకిరాలీ సాహెబ్ ఇలా అన్నారు:

"రాజ్యాంగసభకు సంస్థాన ప్రతినిధులను సగంమందిని రాజులూ, సగంమందిని శాసనసభలూ ఎన్నుకోవాలనే ఈ రాజీకి అంగీకరిస్తే, అభివృద్ధి భోపాలునవాబు సంస్థానాధిపతులే సర్వస్వతంత్రులని, వారి అంతరంగిక పాలనలో వారిదే ఆఖరునిర్ణయంఅనీ కోరిన ఆంశాలకూ అంగీకరించవలసి వస్తుంది.

"సంస్థానాధిపతుల దుర్వాంఛలను మన మంగీకరిస్తూ పోరాదు. ఈ తీర్మానాన్ని ఈ సభనిరాకరించాలని కోరుతున్నాను. భోపాలు నవాబు దేశ స్వతంత్రానికి ఎన్నోఆటంకాలు కల్పిస్తూ కుట్రలు పన్నుతున్నాడు. ఇలాంటి సంస్థానాధిపతి తన ఇష్టంవచ్చిన వారిని రాజ్యాంగ సభకు నామినేట్ చేయవచ్చునన్న ఈ తీర్మానాన్ని అంగీకరిస్తే, తిరిగి నేను భోపాలు ప్రజలకు మొగమెలా చూపగలను?" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించి తీర్మానాన్ని వ్యతిరేకించారు.

### ఒకవేపు తప్పంటూనే మరోవేపు నెహ్రూ సమర్థన

పండిత నెహ్రూ ఇలా విమర్శలకు బదులు చెప్పారు: "కేవలం రాజులు చేసిన పనులపై ఆవేశం కనబరిస్తే చాలదు. అసలు సమస్యను నేటి పరిస్థితులలో ఎలా ఎదుర్కోవాలో చూడాలి. తీవ్రంగా ఉపన్యసిస్తే లాభంలేదు. యువకుడిగా ఉన్నప్పుడు నేనూ అలాగే మాట్లాడేవాణ్ణి. కాని నేటి పరిస్థితిలో అంతకంటే నిర్మాణాత్మకమైన దృష్టి కావాలి.

"నేనే ఈ తీర్మానం తయారుచేశాను. నేను గంభీరమైన మనిషిని. ఈ తీర్మానం ఏ మాత్రం మన ప్రతిష్ఠకు లోటు కలిగించేదిగా లేదు, అసలీ రాజీ షరతులు నాకే నచ్చలేదు, నా ఇష్టప్రకారం జరిగేట్లయితే సంస్థాన ప్రజా ప్రతినిధులను అందరినీ రాజ్యాంగసభకు తీసుకువచ్చేవాణ్ణి. కాని ఈ రాజ్యాంగసభ కొన్ని నియమాలకు నిర్బంధాలకు లోబడి పనిచేయవలసి వుంది. అందువల్ల నరేంద్రమండలి కోర్కెలు కొన్నిటితో రాజీ పడవలసివచ్చింది" అని ఆ రాజీకి ఒప్పుకోకపోతే రాజ్యాంగసభ పోతుందని అలా చేయరాదని నెహ్రూ వాదించారు. ఆఖరుకు తీర్మానం నెగ్గింది.

### బాధ్యతాయుత ప్రభుత్వమేర్పడాలి

సంస్థానాలలో వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని, రాజ్యాంగసభ చేసిన రిపబ్లిక్ తీర్మానానికి ఆమోదం తెలుపుతూ మరొక తీర్మానాన్ని ఆచార్య నరేంద్రదేవ్ ప్రవేశపెడుతూ ఇలా అన్నారు:

"కేవలం బ్రిటిష్ పోయినంత మాత్రానమన పోరాటంముగియదు. బ్రిటిష్‌స్థానేజమీందార్లు, పెట్టుబడిదార్ల రాజ్యం ఏర్పరచడానికి మన

## జమీందారీలను వెంటనే రద్దుచేయాలి

### తమిళనాడు రాష్ట్రకాంగ్రెసు తీర్మానం

మద్రాసు, ఏప్రిల్ 20

తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసుకమిటీ యివ్వాళ కామరాజనాడారు అధ్యక్షతను సమావేశమైంది. నాడార్‌పై విశ్వాస రాహిత్య తీర్మానచర్చను వాయిదావేశారు.

కార్మికులయెడల ప్రభుత్వం అనుసరించే పంధాను వెంటనే విర్జించి, కార్మికుల న్యాయమైన హక్కులను చట్టరీత్యా అంగీకరిస్తూ వేరేశాసనం చేయాలని కోరారు.

మరొక తీర్మానంలో జమీందారీవిధానాన్ని వెంటనే రద్దుచేయాలి కోరారు.

## కార్మికుల సంఘాన్ని గుర్తించకపోవడం సహించరానిది

### జయప్రకాశ్ ప్రకటన

కోయంబత్తూరు, ఏప్రిల్ 19

మెట్టూరు మిల్లు కార్మికుల సమ్మెను గురించి సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశనారాయణ యిలా ప్రకటిస్తున్నారు:

"మెట్టూరుమిల్లులో పనిచేసే 2500 మంది కార్మికులు గత 64 దినాలనుండి సమ్మె చేస్తున్నారు. వీరు కోరేదేమిటి? తమ యూనియన్‌ను గుర్తించాలి; బోనసుయివ్వాలి అనే. ఇవి అతిసాధారణవిషయాలు. 1947 వ సంవత్సరంలో యజమానులు కార్మికసంఘాలను గుర్తించక పోవడం చాల విచిత్రంగా ఉంది భారతకార్మికోద్యమము నిర్మాణయుక్తముగా ఎంతో అభివృద్ధి చెందినది. అలాంటప్పుడుఇంకా యజమాన్లు కార్మికసంఘాన్ని గుర్తించకపోవడం సహించరానిది. కార్మికులు తమ కోర్కెలను సాధించుకోవడానికి సంఘాలను నిర్మించుకోవడం వారి హక్కు. ఇది కాదనడం ఎవరితరంకాదు.

"ఎంతో శాంతియుతంగా, ఐక్యతతో పోరాటం సాగిస్తున్న కార్మికులకు నా అభివందనాలర్పిస్తున్నాను. వారు జయం పొందుతారనే విషయంలో నాకేమాత్రం సందేహంలేదు."

సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలు ఏర్పడాలి. ఈ విషయంలో రాజీపడడం కుదరదు. సంపూర్ణ స్వపరిపాలనకన్నా తక్కువేదికావాలన్నా అపహాస్యపాత్రం కాగలదు.

### దేశాన్ని ముక్కలుచేయరాదు

"దేశాన్ని ముక్కలుచేసే ఏప్రయత్నాన్ని గాని మనం సహించరాదు. యూరోపులో చిన్న రాజ్యాలేర్పడి ఏ పెద్దరాజ్యంకిందికో పోతున్నవి. భారతదేశం విభజించబడినా అదేగతి పడుతుంది. భావిభారత ప్రభుత్వం ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రతివ్యక్తి స్వాతంత్ర్యాన్ని కాపాడుతుంది."

సంస్థానాలు భారత ప్రభుత్వంలో విడదీయరాని భాగాలుగా ఉండాలని కృష్ణమూర్తి గారు అన్నారు.

### సంస్థానాలలో పౌరహక్కులేవు

ప్రొ ఫెసర్ మష్రూకీగారిలా ఉపన్యసించారు:

"బ్రిటిష్ ఇండియాలోని సోదరులలాగే తమకు స్వతంత్రం కావాలని సంస్థాన ప్రజాపీఠం గొంతెత్తి కోరుతున్నది. భోపాలు సంస్థానంలాంటి వానిలో ఏమాత్రం పౌరహక్కులులేవు. వయోజనులందరికి ఓటింగు హక్కు కావాలన్న ప్రజావాంఛ కేవలం కాగితంమీదనే నిలిచిపోయింది. సంస్థానాధిపతులు మారకపోతే వారికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తారు."

# మన నాయకులు తమ భేదాలను తామే పరిష్కరించుకోవాలి

## నిర్ణయాన్ని బ్రిటిష్‌వారి చేతిలో పెట్టరాదు

### మధురలో కామ్రేడ్ కుమారమంగళం ఉద్ఘాటన

మధుర, ఏప్రిల్ 21

"ఈ రోజున భారతదేశ నాయకుల మధ్య ఉన్నతగాదాలన్నింటికి మూలకారణం భారతదేశం ఏకఖండంగా ఉండాలా - లేదా అనేదే. ఈ సమస్యను ప్రజల నిర్ణయానికి వదిలివేయడం ఉత్తమ మార్గమని కమ్యూనిస్టులం అంటున్నాం—."

అని ఇవ్వాళ మదురలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ మోహన్ కుమారమంగళం ఉపన్యసిస్తూ ఉద్ఘాటించారు.

మోహన్ తన ఉపన్యాసంలో యిలా అన్నారు:

"మన భారత నాయకులు తమ విభేదాలను తమలోనే చర్చించుకొని పరిష్కరించుకోవాలిగాని, నిర్ణయాన్ని బ్రిటిష్‌వారి చేతుల్లో పెట్టకూడదు. ఈరోజున భారత దేశ నాయకులమధ్యఉన్న తగాదాలన్నింటికీ మూలకారణం భారతదేశం ఏకఖండంగా ఉండలా- లేదా అనేదే. ఈ సమస్యను ప్రజా నిర్ణయానికి వదలివేయడం ఉత్తమమని కమ్యూనిస్టులం ఎడతెగని ప్రచారం చేస్తున్నాం.

"1948జూనునాటికి అధికారం అప్పగిస్తామనే బ్రిటిష్ నిర్ణయాన్ని ఆహ్వానిస్తాం. కాని బ్రిటిష్‌వాళ్ళు విడిచివెళ్ళేముందు తమ పలుకుబడిని మనదేశంలో ఉంచుకోడానికి నక్కజిత్తులు వేస్తారని ప్రజలను హెచ్చరిస్తున్నాం. బ్రిటిష్‌వాళ్ళు మనదేశాన్నుండి వైదొలగితే స్వదేశసంస్థానాలు వేరువేరుగా



ఉండకూడదు. భారతయూనియన్‌లో కలవాలి."

ప్రజలు అనుభవిస్తున్న ఆర్థిక బాధలను గురించి కామ్రేడ్ మోహన్ ప్రస్తావిస్తూ, కమ్యూనిస్టులు సూచిస్తున్న ఆర్థిక కార్యక్రమం అమలుజరిపితేనే ప్రజల స్థితి బాగుపడుతుందని తెలియజేశారు. దేశమంతటా వచ్చే సమ్మెలకు కమ్యూనిస్టులే బాధ్యులనే అపవాదును ఖండించారు. నిష్పాతంలేని విచారణకమిటీద్వారా దౌర్జన్యాని కారకులెవరో నిర్ణయించవలసిందిగా కామ్రేడ్ మోహన్ కోరారు.

## పోటీ ట్రేడ్‌యూనియన్ సంస్థ నిర్మాణం

### కార్మిక ఐక్యతావిచ్ఛిన్నతకు కాంగ్రెసు కార్యక్రమం

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

కార్మికుల ఐక్యతనువిచ్ఛిన్నంచేయడానికి మిల్లుయజమానుల తోడ్పాటుతో సర్దార్ పటేలు స్థాపించిన 'హిందూస్థాన్ మజూర్ సేవకసంఘం' తన విచ్ఛిన్న కార్యక్రమాన్ని సాగించడానికి కొత్తఎత్తులు వేస్తూ ఉంది

ఈ మజూర్ సేవక్ సంఘం నిజమైన రంగు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో బట్టబయలైంది. అందువలన వేరేదేశవ్యాపితమైన ఒక ట్రేడ్‌యూనియన్ సంస్థను నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కార్మికరంగంలో పనిచేయడానికి అభిలాషగల కాంగ్రెసువాదులను మే మొదటి వారంలో జరగబోయే మహాసభకు పంపించవలసినదిగా రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు కాంగ్రెసు కార్యదర్శి శంకర్రావుదేవు తాకీదులు పంపించారు.

ఈ పోటీ ట్రేడ్ యూనియన్ సంస్థ కాంగ్రెసు సిద్ధాంతం (యజమానులు-కార్మికుల సామరస్యం) తో నడుపబడుతుందని

## 'బెంగాలుకు కేంద్రం డబ్బివ్వరాదు'

### రాష్ట్రకాంగ్రెస్ నివేదిక

కలకత్తా, ఏప్రిల్ 20

బెంగాలు రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం నుండి డబ్బును కోరింది. అందుపై కాంగ్రెస్ పార్టీవారు తాత్కాలిక ప్రభుత్వఉపాధ్యక్షుడైన నెహ్రూకు ఒక నివేదికను పంపారు. డబ్బు ఇవ్వవద్దన్నారు.

రాష్ట్ర ఆదాయం అంతా ఖర్చుపెట్టి కేవలం కేంద్రంపై ఆధారపడుతున్నారని, పాలనలో అసమర్థత లంచగొండితనం పెరిగిపోయిందని కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి ఆ నివేదికను పంపుతూ ఒక జాబు వ్రాశారు. సరైన లెక్కలు పెట్టి, మొండిరహంకారాన్ని పాలనలో, ఉద్యోగాలలో కలుగచేసుకోకుండా, సరైన పద్ధతికి రాష్ట్రప్రభుత్వం వచ్చేవరకు డబ్బు ఇవ్వకూడదని ఈ నివేదికలో ఉన్నది

## బాధ్యతాయుత ప్రభుత్వం వద్దట!

### మైసూరు ముస్లింలీగు వితండవాదం

బెంగుళూరు, ఏప్రిల్ 19

మైసూరు ముస్లింలీగు వార్షిక సమావేశం మొన్నరోజులు జరిగి ముగిసింది. బాధ్యతాయుత ప్రభుత్వం వస్తే మెజారిటీకి (అంటే హిందువులకు) పెత్తనం వస్తుందని కాబట్టి ఇవ్వకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానం చేశారు.

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 22 : మంగళవారం

## రైతులకు రంగాగారి సలహా!

## కరువు తొలగించే బాధ్యత

ధాన్యం ధర నిర్ణయించడంలో రైతుకు అన్యాయం జరిగినమాట నిజం. గత నాలుగు యేండ్లుగా రైతుసంఘాలు యీ విషయంలో ఆందోళన చేస్తున్నాయి. పుట్టి రైతుకు ధాన్యం మూతకు 166 పౌన్లు ఇస్తా 1 కు 11 లు ఇవ్వాలని రైతుసంఘాలు కోరుతున్నాయి. రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, బట్టలు మొదలగు జీవితావసర వస్తువులు కూడ కంట్రోలు ధరకు అందజేయాలని రైతుసంఘాలు డిమాండు చేస్తున్నాయి. కేవలం ఆహారకరువు తీర్చడానికి, పండించే రైతులకు ప్రోత్సాహమివ్వడానికి ఇదొకటే ఉత్తమమైన మార్గం.

కాని ఇంతవరకూ మద్రాసు ప్రభుత్వం ఈ మార్గాన్ని అనుసరించలేదు. అది ధాన్య సేకరణకు వ్యాపారస్తులపైన ఆధారపడుతూంది ...

# గాజుల్లంక కాల్పుల నిరసన

## కాల్పులకు గురియైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం యిప్పించాలి

చల్లపల్లి, ఏప్రిల్ 20

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి చలసాని శ్రీనివాసరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

ఈనెల 10 వ తేదీన రాత్రి గాజుల్లంక రైతులపై పోలీసులు కాల్చారు. ఒక స్త్రీతో సహా నలుగురు మరణించారు. మరి నలుగురు ప్రమాదావస్థలో వున్నారు. తరతరాలుగా సాగుచేసుకొంటున్న రైతుల భూమిని చల్లపల్లి జమీందారు ఆక్రమించ జూస్తున్నారు ... భూమిపై తనకు హక్కుందని గమనించి జమీందారీ దౌర్జన్యాన్ని గాజుల్లంక రైతులపై సాగించారు.

'పండించేవారికే పొలం కావాలన్నారు' గాంధీజీ. జమీందారీ విధానాన్ని రద్దుచేస్తామన్నది కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక. ఆ కాంగ్రెసు ప్రభుత్వం క్రిందే జమీందారీ దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రైతులపై కాల్పులు సాగించి ...

న్యాయమునకై పోరాడు రైతుబిడ్డలను తేలికగా తుపాకులతో కాల్చుట సహించరాని విషయము. తమ న్యాయమగు హక్కుకై పోరాడు రైతుబిడ్డల రుధిరధారలు సక్రమమైన ఫలిత మియ్యగలవని గత కాంగ్రెస్ అమరవీరుల గుణపాఠాలు మేము మరవనప్పటికీ, గాజుల్లంక రైతువీరులనుగూర్చి మాత్రము విచారించుచున్నాము. లంకలలో పోరాటమునకు ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ కార్యదర్శి ఎ. ఎస్. ఆర్. కృష్ణాగారు సహాయము కావించగలనని వాగ్దానమొనరించారు. ఆంధ్రరాష్ట్రయువజనకాంగ్రెసువారు కూడ సహాయము గావించగలరని మాకు ...

## చల్లపల్లి జమీలో మురుగువాటల దురాక్రమణ

శ్రీకాకుళం, ఏప్రిల్ 18

శ్రీకాకుళం గ్రామములో తరాలనుండి మురుగువాటగానున్న గ్రామకంఠ భూమిని చల్లపల్లి జమీందారు తమ్మన రామయ్యకు అమ్మారు. ఆయన జమీందారు మద్దతుతో మురుగువాటలు పూడ్చి ఆప్రదేశములో కొట్టాలు కట్టించుచు గ్రామ మురుగునకు అభ్యంతరము కలుగజేయుచుండగా గ్రామస్తులు టి. రామారావు, టి. వెంకటేశ్వరరావుగార్లు కలెక్టరుగారికి గ్రామ ఆరోగ్యమును గురించి తెలియజేసి ... పిటీషను పెట్టారు. 12—4—47 న డిప్యూటీకలెక్టరుగారు ఆ ప్రదేశమునకు వచ్చి స్థలవ్యత్యాసాన్ని గుర్తించి, అందువల్ల యిబ్బందిపడే ప్రజలను విచారించి ...

## కొత్త నూలు రేషన్ కార్డుల అప్లికేషన్లకు గడువు

### కృష్ణాజిల్లా చేనేతసంఘ ప్రకటన

పెడన, ఏప్రిల్ 16

కృష్ణాజిల్లా యినస్పెక్టరు ... జిల్లాలో వ్యాప్తంగా నూలు రేషను కార్డులు ... 30—4—47 వరకు అప్లికేషన్లు పెట్టుకొంటే ... 3 కార్డులకు 1 పొవు చొప్పున (కార్డు 1 కి 13 తులాలు) ...

## అనధికార కమిటీ విచారణ చెయ్యాలి

### మహిళాసంఘ ఆర్గనైజరు ప్రకటన

## నిర్బంధించి ధాన్యం తీసుకొంటే రైతులు సత్యాగ్రహం చేయాలని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

తెనాలి, ఏప్రియల్ 12

## రాష్ట్ర కాంగ్రెసు జోక్యం చేసుకోవాలి

### విద్యార్థి యువజన కాంగ్రెసు నాయకుల సంయుక్త ప్రకటన

## చిన్న రైతులనుండి ధాన్య సేకరణ

### తాలూకా రైతుసంఘ తీర్మానం

## భమిడిపాటివారికి సన్మానం

### సన్మానసంఘ విజ్ఞప్తి

## కొత్తపేట తాలూకా రైతు ప్రతినిధుల సభ



## బళ్లారి ఇ. ఏ. టి. సి. సూచనలు

### నూలు దొంగవ్యాపారం అరికట్టడానికి

రాయదుర్గం, ఏప్రియల్ 11

ఈనాడు బళ్ళారిజిల్లా ఇ. ఏ. టి. సి శ్రీ కప్పగంతుల ... బహిరంగంగా ... సమావేశపరచి, నూలు, బట్టలు, బ్లాకుమార్కెట్టు చేస్తున్న వ్యాపారులను ... విచారించారు. ప్రజలకు కూడ బట్ట విషయంలో ద్రోహం చేసినందుకు తీవ్రంగా ఖండించారు. నూలు పంపకవిధానంలో ఇప్పుడుండే లోపాలను దిద్దుబాటు చెయ్యడానికి యీ క్రింది సూచనలు అమలు జరపమని చెప్పారు.

## రాయలసీమలో ఆహారధాన్యాల కరువు

### నెలలతరబడి డిపోలలో గింజలులేవు కంభంతాలూకా గ్రామాలలో ప్రజాందోళన

గిద్దలూరు, ఏప్రిల్ 16

కర్నూలుజిల్లా కంభంతాలూకాలో యీ సంవత్సరం పంటలు దాలామట్టుకు దెబ్బతిన్నాయి. మొదటికారు పంటలు అనావృష్టి వల్ల అతివృష్టివల్ల నష్టమయ్యాయి. రెండవకారు వరిపంట పెద్దచెరువుల క్రింద తప్ప చిన్నచిన్న చెరువులక్రింద ... దెబ్బ ...

## బిట్రగుంటలో రైల్వే కార్మికుల ఆందోళన

## కడప జిల్లాలో ధాన్యం కొరత

కడప, ఏప్రిల్ 19

కడపజిల్లా రైతుసంఘ కార్యదర్శి బి. నరసురెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఈ సంవత్సరం కడపజిల్లాలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొత్తం పంట జిల్లా ప్రజలకు 6 మాసాల గ్రాసానికి కూడ చాలదు. ప్రభుత్వ అంచనాల ప్రకారంకూడ మొత్తం పంట 80 వేల టన్నులు మించలేదు. జిల్లా జనాభా 11 లక్షల పైనవుంది. 1 లక్ష 80 వేల టన్నులకు పైగా ఆహారధాన్యాలు కావాలి. ప్రభుత్వలెక్కల ప్రకారం జిల్లాలో నిల్వ చాల తక్కువగావుంది ...

## తాడిపత్రి తాలూకాలో తిండి కొరత

తీర్మానాలు

## ఇళ్ళస్థలాల అన్యాక్రమం

## లేఖలు

## గుంటూరు రేషనింగ్ ఆఫీసులో అక్రమాలు

కొత్త రేషన్ కార్డులు యివ్వటం మొదలు పెట్టి 17 రోజులు అయినప్పటికీ కొంతమందికి యింతవరకూ ... కార్డులు అందక ప్రతిరోజూ రేషనింగు ఆఫీసుచుట్టూ తిరగలేక ... కార్డు యివ్వమని అడిగితే ... సమాధానం చెప్పక ... మాపురా అని ... విసుగా ప్రతిరోజూ ... రేషనింగు ఆఫీసువద్ద ... (సౌత్ సర్కిల్) ...

## గుడివాడ తాలూకా యువజనసంఘం

### కార్మిక వైజ్ఞానిక విద్యకు అవార్డు కృషి


# అభివృద్ధి నిరోధకుల ప్రతినిధి డీగాల్

## ఫ్రాన్సు క్షేమానికే ప్రమాదకర మవుతున్నాడు

## కమ్యూనిస్టు నాయకుడు థోరే విమర్శ

పారిస్, ఏప్రిల్ 20

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడూ, ఉపప్రధాని అయిన మారిస్‌థోరే ఒక ముఖ్య రాజకీయోపన్యాసం చేస్తూ, డిగాల్ విద్రోహకర చర్యలను తీవ్రంగా ఖండించారు.



"ఫ్రెంచి అభివృద్ధినిరోధక వర్గాలన్నింటికీ డిగాల్ తలలోనాలుకగా పనిచేస్తున్నారు. రిపబ్లిక్కు రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్న వారంతా డిగాల్‌వెనుక చేరుతున్నారు. వీరు రిపబ్లిక్కు రాజ్యాంగానికే కాదు - ఫ్రాన్సు దేశానికే శత్రువులు. ఇటువంటి వారంతా తన వెనుక చేరడం డిగాల్‌కు ఇష్టం లేక పోవచ్చు. కాని, అతని చర్యల ఫలితం యీవిధంగా ఉంది," అని థోరే స్పష్టం చేశారు.

డిగాల్ ఫ్రెంచి ప్రభుత్వ నాయకుడుగా ఉన్నప్పుడు ఆహారం, దొంగమార్కెట్టు మొదలయిన ప్రధాన సమస్యల నన్నిటినీ ఎలా నిర్లక్ష్యంచేశాడో థోరే బయటపెట్టాడు. డిగాల్ అనుసరించిన సామ్రాజ్యవాద విధానంవల్లనే ఫ్రాన్సుకు సిరియా, లెబనాన్ దేశాలతో సత్సంబంధాలు లేకుండా పోయిందని గుర్తుకుతెచ్చారు.

"అదేవిధాన్ని ఇండో చైనా, మడగాస్కర్ దేశాల్లో కూడా అనుసరించాలని కొందరు తహతహలాడుతున్నారు," అని అన్నారు.

ఇప్పుడు అమలులో ఉన్న వివిధపార్టీల సంయుక్త పరిపాలనా పద్ధతిపై డిగాల్ సాగిస్తున్నదాడిని ఖండించారు.

"దేశశ్రేయస్సుకోసం వివిధ పార్టీలు పోటీపడి పనిచేయడం ప్రజాతంత్ర వ్యవస్థను బలపరచడానికి చాల ప్రధానం. ఈ విధమైన సంయుక్తపాలనా పద్ధతిపై తరుచుగా దాడి సాగించేది ఒక్కపక్షమే. అది అభివృద్ధి నిరోధకపక్షం."

ఫ్రెంచి అంతరంగిక, విదేశ వ్యవహారాలను, వలసదేశ పరిస్థితులను థోరే సమీక్ష చేశారు. [illegible] యూనియన్‌కు చెందిన ఇండోచైనా, [illegible] యిన వలసదేశాలను గురించి చెబు[illegible] ఇలా అన్నారు :

"మన ఫ్రెంచి సైనికుల రక్తం, ఫ్రెంచి యూనియన్‌లోని మన సోదర పౌరుల రక్తం కాల్వలు గట్టి ప్రవహిస్తోంది. ఇది ఓటుంగా సోదరప్రజలమధ్య అకారణ యుద్ధం. ఆ దేశం అభివృద్ధికేకాకుండా, ఫ్రాన్సు శ్రేయస్సుకుకూడా ఇది భంగకరం. దీనికొక్కటే పరిష్కారమార్గముంది. అక్కడి ప్రజలపైనా, వారు తమ నాయకులుగా ఎన్నుకొన్నవారిపైనా పూర్తి విశ్వాసం వుంచడం ఒక్కటే రెండుపక్షాలవారికి శ్రేయస్కరం."

### "స్నేహితులమంటూ వచ్చేవారిని జాగ్రత్తగా కనిపెట్టాలి"

థోరే ఇంకా ఇలా అన్నారు :

"కొన్ని ప్రభుత్వాలు మనపట్ల అంతులేని స్నేహాన్నిప్పుడు కనబరుస్తున్నాయి. మనపై స్నేహం ఒలకబోస్తూనే, మన దేశాన్ని అన్నివిధాలా తమ పెత్తనం క్రిందికి తీసుకోడానికి కుట్రలు సాగిస్తున్నాయి. ఇటువంటి ప్రభుత్వాలను జాగ్రత్తగా కనిపెట్టి, వాటి కుట్రలను భగ్నంచేయడం అత్యవసరం".

### అమెరికా వక్రదృష్టి

"మిత్రరాజ్యాలన్నీ శాంతికాముకులే అని, సద్భావపూరితములని నాకు నమ్మకం ఉంది. అంతమాత్రంచేత, అట్లాంటిక్ అవతలి తీరంలో జరుగుతూన్న ప్రధాన ప్రకటనలనూ వాటి ఫలితాలనూ ఎవ్వరూ ఉపేక్ష చేయకూడదు. ప్రజాతంత్రం అంటే అమెరికా ప్రభుత్వంచేస్తున్న నిర్వచనాలు చాల వింతగా ఉన్నాయి. గ్రీసు మొదలైన దేశాల్లోని ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను ప్రజాతంత్రయుతములంటూ బలపరచడం ఆశ్చర్యకరంగా ఉంది.

"అమెరికా ప్రభుత్వం చేసిన ప్రకటనలు, ఫ్రెంచి అభివృద్ధినిరోధక వర్గాల్లోకూడా, అడుగారిపోతున్న దురాశలను తిరిగి రేకెత్తిస్తున్నాయి," అని థోరే అన్నాడు.

### సోవియటు, ఫ్రాన్సు సన్నిహితత్వం

జర్మనీతో శాంతి ఒడంబడికను గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు :

"జర్మనీ విషయంలో ఫ్రెంచి ప్రజాభిప్రాయానికీ, సోవియటు దృక్పథానికీ చాల సన్నిహితత్వం ఉంది. బ్రిటన్, అమెరికాల దోరణి, ఫ్రెంచి ప్రజాభిప్రాయంతో ఏకీభవించడంలేదు."

సార్ రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశం ఫ్రాన్సుకులేదని థోరే స్పష్టం చేశారు. ఫ్రాన్సు పునరుజ్జీవనానికి రూర్ బొగ్గుసప్లయి అత్యవసరమని మరొకసారి నొక్కి చెప్పారు.

---

## మిత్రరాజ్య ఐక్యతకు వలసదేశపీడన అంతరించడం అవసరమని నెహ్రూ

వాషింగ్టన్, ఏప్రిల్ 19

ప్రపంచ ప్రసిద్ధి పొందిన గాయకుడూ, నీగ్రో నాయకుడూ అయిన పాల్‌రాబ్సన్ వచ్చేవారం 'సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రదర్శన' ఒకటి జరుపబోతున్నారు. ఈప్రదర్శనను నెహ్రూపండితుడు ఈ దిగువ సందేశం పంపాడు :

"వలసదేశ పీడన పూర్తిగా రూపుమాసిపోయి, ప్రపంచంలో అన్ని దేశాలకూ సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండేనేగాని మిత్రరాజ్యాల ఐకమత్యంతో ఉండడంగాని, మిత్రరాజ్యసమితి జయప్రదం కావడంగాని సాధ్యంకాదని నా నమ్మకము. ఈ విషయాన్ని దృష్టిలోపెట్టుకొని మిత్రరాజ్యసమితి వ్యవహరించవలసిన సమయం వచ్చింది.

"మీ ప్రదర్శనలు జయప్రదం కావాలని కోరుతున్నాను.

## మిత్రరాజ్యాధికారాన్ని కాపాడానికి సోవియట్‌ప్రయత్నం ఓడిపోయింది

న్యూయార్కు, ఏప్రిల్ 19

గ్రీసు, టర్కీలపట్ల అమెరికా వైఖరిపై భద్రతా సంఘంలో చర్చ నిన్న ముగిసింది.

గ్రీసు, టర్కీలకు అమెరికా ఇవ్వదలచిన సహాయంపై మిత్రరాజ్యసమితి అదుపాజ్ఞలుండాలనీ, అలా లేకపోతే మిత్రరాజ్యసమితిని త్రోసిరాజు చేయడం జరుగుతుందనీ సోవియటుచేసిన ప్రతిపాదనపై వోటింగు జరిగింది.

ఫ్రెంచి ప్రతినిధి పారోడీకూడ ఈ సూచనను వ్యతిరేకించాడు. ఆంగ్లో - అమెరికన్ ముఠా తమ సంఖ్యాబలంతో, సోవియటు ప్రతిపాదనను ఓడించింది. సోవియటు, పోలెండు ప్రతినిధులు మాత్రమే ఈ సూచనకు అనుకూలంగా వోటుచేశారు.

గ్రీసుపై పొరుగురాజ్యాలు ఒత్తిడిచేశాయనీ, అందువల్ల మిత్రరాజ్యసమితి సరిహద్దు కమిటీలను నియమించాలనీ అమెరికా చేసిన సూచన ఈ సంఖ్యాబలంతోనే నెగ్గింది.

## సోవియటుపై విషప్రచారం

### 'ప్రవ్దా' ఖండన

మాస్కో, ఏప్రియల్ 19

1941 లో కుదిరిన బ్రిటన్ - సోవియట్ పరస్పర సహకార ఒడంబడికను సవరించి, బలపరచడంకోసం మాస్కోలో రెండు ప్రభుత్వాల ప్రతినిధులకూ సంప్రతింపులు జరుగుతున్నాయి. ఈ సంప్రతింపుల వరితాలింకా తేలలేదు.

కాని, సామ్రాజ్యవాద పత్రికలు సంప్రతింపులను చెడగొట్టడానికి ప్రయత్నాలప్పుడే ప్రారంభించాయి. బ్రిటన్ అమెరికాల సంబంధాన్ని చెడగొట్టాలన్న ఉద్దేశంతోనే సోవియటు ప్రభుత్వం ఈ సంప్రతింపులు నడుపుతూందనీ, అందువల్లనే ఒడంబడిక ఇంకా కుదరలేదనీ "న్యూయార్కు టైమ్సు" గతవారం ఒక తప్పుడువార్త ప్రకటించింది 'రాయిటర్' వార్తా సంస్థ రాజకీయ విలేఖరి దానికి చిలవలపలవలు కల్పించి ప్రచారం చేశాడు.

సోవియటు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవ్దా' ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. "ఈ ప్రచారం అసంబద్ధపు రాత. బ్రిటన్ అమెరికాపత్రికలూ, రేడియోలు సిగ్గూ, బిడియంలేకుండాప్రచారంచేస్తున్న ఈవార్తను ఖండించవలసిన అవసరం కూడా లేదు.

"వీరు ఆపాదిస్తున్న అర్థం ఇచ్చే సూచన సోవియటు ప్రతిపాదనల్లోలేదని అధికారరీత్యా తెలుస్తూంది. అమెరికాతోగాని, ఫ్రాన్సుతోగాని బ్రిటన్‌కున్న మంచి సంబంధాలవిషయమై సోవియట్‌కున్నదూషిలాంటి ఆక్షేపణలేదు. బ్రిటన్‌అమెరికాలకూ, బ్రిటన్ ఫ్రాన్సులకూ గల సంబంధాలు పెంపొందాలనే సోవియటు కోరుతూంది. కాని అది సోవియటుపై దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరగకూడదనే మా వాదన. సోవియటు బ్రిటనులమధ్యకూడా స్నేహం అభివృద్ధి కావాలనే సోవియటు కోరుతూంది.

"ఏదేశంగాని మరొక దేశంతో ఒడంబడిక కను దలపెట్టినప్పుడు, తనకు వ్యతిరేకంగా జరిగే కుట్రల్లో ఆ దేశం పాల్గొనకూడదని ఆశించడం సహజమే.

"ఇంత ముఖ్యమైన విషయంలో 'రాయిటర్' విలేఖరి పుక్కిటి పురాణాలను ఆధారంగా తీసుకోవడం సహించరాని విషయం" అని 'ప్రవ్దా' ఖండించింది.

## మిత్రరాజ్య విచారణకమిటీ రిపోర్టులు పోయాయట

జినీవా, ఏప్రిల్ 18

గ్రీసు పరిస్థితులను గురించి విచారణ జరపడానికి భద్రతా సంఘం లోగడ ఒక విచారణ సంఘాన్ని నియమించింది. ఈ కమిటీ తన విచారణను ముగించి, పూర్తి నివేదికను తయారు చేయడానికి ఇటీవల జినీవా వచ్చింది.

ఇప్పుడు ఈ కమిటీ విచారణకు సంబంధించిన పత్రాలన్నీ పోయినట్లు కమిటీ కార్యదర్శి కర్నల్ ఇండ్ ప్రకటించాడు.

పై కమిటీ విచారణ గ్రీసు ఫాసిస్టు ప్రభుత్వానికీ, బ్రిటన్, అమెరికాల దోర్యాలకీ ప్రతికూలంగా పరిణమించినట్లు బాగా స్పష్టమయింది. కమిటీ నివేదిక వైటపడితే పై మూడు ప్రభుత్వాల వన్నాగాలకు వ్యతిరేకమవుతుందన్నది ధృవపడింది. పత్రాలిప్పుడు కనబడకుండా పోవడానికీ, ఈ విషయానికి సంబంధం ఉన్నట్లు అనుమానంగా ఉంది.

## కొత్త మిల్లులు ఇక నిర్మించరాదు మరకదుళ్ళ కోటాను స్వీకరించాలి

### కాంగ్రెసు అసెంబ్లీపార్టీ తీర్మానాలు

మద్రాస్, ఏప్రిల్ 20

ఇవ్వాళ మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసు సమావేశం, ప్రధాని రామస్వామిరెడ్డియార్ అధ్యక్షతన జరిగింది.

పార్టీ సమావేశాన్ని 10 రోజులవరకు వాయిదా వేయమంటూ ప్రతిపాదించిన ప్రకాశంగారి తీర్మానం అత్యధిక వోట్లతో నిరాకరించబడింది.

### విశ్వనాధంగారి తీర్మానం

శాసనసభలో సభ్యుడైనా కాకుండా డాక్టరు సుబ్బరాయన్‌ను మంత్రిగానూ, సభానాయకుడుగానూ నియమించుటచట్టవిరుద్ధమని తెలియజేస్తూ తెన్నేటి విశ్వనాధంగారు ఒక తీర్మానాన్ని పంపించారు. కాని, ఇవ్వాళ ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. సమావేశంలో ఉన్నపరిస్థితినిబట్టి లాభంలేదని తనప్రతిపాదన మానుకున్నానని విశ్వనాధంగారు తెలియజేశారు.

### మరకదుళ్ళకోటాను అంగీకరించాలి

"ఇక కొత్తగా రాష్ట్రంలో బట్టల మిల్లులను నిర్మించరాదు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన 3,62,000 మరకదుళ్ళను స్వీకరించాలి" అనే తీర్మానం మంత్రి భక్తవత్సలంగారు ప్రతిపాదించారు.

ప్రకాశంగారు మాట్లాడుతూ మరకదుళ్ళకోటాను నిరాకరించుటకు రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా హక్కున్నదనియూ, ఈ విషయంలో తనస్కీముకు గాంధీజీఆమోదం ఉందనీ తెలియజేశారు.

మరకదుళ్ళ కోటాను నిరాకరించవలసిందిగా సభ్యులను మరీమరీ కోరారు.

భక్తవత్సలంగారి తీర్మానం 90 — 19 ఓట్లతో ఆమోదించబడింది.

## సంస్థాన సభ

(మొదటి పేజీ తరువాయి)

"త్వరలోనే ప్రజావాంఛలకు అంగీకరించకపోతే సంస్థానంలో మహోద్యమం విజృంభిస్తుం"దని బాలకృష్ణశర్మ అన్నారు. తీర్మానం అంగీకరించబడింది.

తర్వాత సభను రేపు సాయంత్రానికి వాయిదా వేశారు.

### సభా వేదికదగ్గర ప్రేలుడు

సభవద్ద సంస్థానాధిపతుల తొత్తులెవరో ప్రేలుడు పెట్టారు. అది ప్రేలడంతో కొంత గగ్గోలు బయలుదేరింది. నెహ్రూ ప్రయత్నంతో తర్వాత శాంతి ఏర్పడింది.

## మిరాజ్ సంస్థానంలో సంస్కరణలు

### అసలుపెత్తనం రాజుదే

మిరాజ్, ఏప్రిల్ 20

ఇటీవల సంస్థానాధిపతులు కొందరు కొన్ని బూటకసంస్కరణలను ప్రవేశపెట్టి తమ నిరంకుశపాలనను చిరస్థాయిగా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్థిక, రక్షణ మొదలైన ప్రధాన శాఖలను మినహా చిన్నశాఖలన్నీమంత్రులకిచ్చిన కొచ్చిన్‌రాజా ప్రజాపాలకుడంటూ కాంగ్రెస్ నాయకులు పొగడడం మొదలుపెట్టారు. అందులో ప్రజలకు నిజమైనఅధికారాలు లేవన్న అంశాన్నే మరచిపోతున్నారు.

ఈరోజు మిరాజ్ రాజాగారు కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టాడు. మహారాజాగారి ఛత్రచ్ఛాయ క్రింద బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనం తమ లక్ష్యమన్నారు.

ఆ సంస్కరణలలోని అంశాలివి :

21 ప్రతినిధులతో శాసనసభ ఏర్పడుతుంది. అందరూ ఎన్నుకోబడతారు. (వోటింగు హక్కెవరికో వివరించలేదు) అధ్యక్షుడు అసెంబ్లీకి బాధ్యుడుగా ఉంటారు. అతనిని సభే ఎన్నుకుంటుంది.

కాని మంత్రివర్గ అధ్యక్షునేమో రాజాగారే నియమిస్తారు. ప్రధాని సలహాపై మరిద్దరు మంత్రులను రాజే నియమిస్తాడు. సమిష్టి బాధ్యతతో మంత్రివర్గం పనిచేస్తుంది, దివాను మంత్రివర్గానికి లోబడి ఉంటాడు.

రాజు సొంత వ్యవహారాలు, బ్రిటన్‌తో సంబంధాలు, ఇతర సంస్థానాలతో సంప్రతింపులు, ఆర్థిక వ్యవహారాలు మినహా మిగతవేవో మంత్రులకు అప్పచెపుతారట. ఏతీర్మానాన్ని గాని పునరాలోచించాలని మంత్రివర్గానికి రాజు తిప్పి పంపవచ్చు. అంటే అసలు అధికారాలు, బ్రిటిష్ కుట్రలకు అవకాశాలు రాజు చేతనే ఉంటవి.

### అతిశయోక్తి అభినందనాలు

ఇలా ఉన్నప్పటికి ఈ సంస్కరణలను డాక్టర్ పట్టాభిగారు అభినందిస్తూ సందేశం పంపారు. ఇదే బాధ్యతాయుత ప్రభుత్వమన్నారు. ఆదర్శ సంస్థానాధిపతి అని పొగిడారు. అయినా దక్కన్ యూనియన్ ఏర్పడితే ఇవన్నీ పోరాయిగదా అని విచారపడ్డారు. దక్కన్ యూనియన్‌వస్తే అందులో ఈ సంస్థానం చేరిపోతుంది.

ఆచార్య కృపలానీ ఒక సందేశంపంపుతూ "రాజు చేతనున్న అంశాలనుకూడ మంత్రుల సలహాతో పాలించే సాంప్రదాయ మేర్పర్చా" లని కోరారు. వీరుకూడ రాజును అభినందించారు.

## మత సామరస్యానికి సాయపడండి

### సంపాదక మహాసభ తీర్మానాలు

మద్రాసు, ఏప్రిల్ 20

మద్రాసులో జరుగుతున్న అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభవారు మతసామరస్యంకొరకు — శాంతి కొరకు-గాంధీ జిన్నాలుచేసిన సంయుక్త విజ్ఞప్తిని అభినందించారు. దేశంలోఉన్న అన్నిమతాలవారిమధ్య సుహృద్భావం పెంపొందింపజేయడానికి కృషిచేయవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు.

సంపాదకుల 6 వ మహాసభ అనేకతీర్మానములు చేసిన తరువాత యివ్వాళ మధ్యాహ్నం ముగిసింది.

మహాసభకు సందేశం పంపినందులకు గాంధీజీకి కృతజ్ఞత తెలుపుతూ, దేశంలో శాంతియుతమైన పరిస్థితులు తిరిగి నెలకొల్పుటకు పత్రికలన్నీ విశ్రాంతి లేకుండా కృషి చేస్తాయని హామీయిచ్చారు.

కొన్ని వార్తలను పత్రికలలో ప్రచురించడానికి నిర్బంధాలు కల్పించేముందు కేంద్రప్రభుత్వం-రాష్ట్రప్రభుత్వాలు పత్రికా సంపాదకసంఘాలతో సంప్రతించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

భారత ప్రభుత్వం ఇటీవల నియమించిన పత్రికా చట్టాల కమిటీకి పత్రికల తరపున మెమొరాండం తయారుచేసి సమర్పించడానికి సర్ ఫ్రాన్సిస్‌లో, సి. ఆర్. శ్రీనివాసన్, జె. ఎన్. సహాని, కె. శ్రీనివాసన్‌గార్లతో ఒక కమిటీని నియమించారు.

హెడ్డింగులు పెట్టడంలోనూ, రైపులు పెట్టడంలోనూ అభ్యంతరాలు పెట్టుతున్నందుకు బెంగాలు ప్రభుత్వ చర్యపట్ల తమ అసమ్మతిని తెలియపరచారు.

భవిష్యత్తులో ఆశియా ఖండంలో వివిధ దేశాల పత్రికలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడానికి ఆశియా పత్రికా ప్రతినిధుల సమావేశంయేర్పాటు చేయాలనే వాంఛను వెలిబుచ్చారు.

అధ్యక్షుడు దేవదాసు గాంధీగారి ఉపసంహారోపన్యాసంతో మహాసభ ముగిసింది.

END OF ISSUE